https://vijayamdaily.com
# విజయం
అక్షర సమరానికి నాంది..
పేజీలు : 6
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
మంగళవారం / సెప్టెంబర్ 20 / 2022
https://vijayamdaily.com





- ఆందోళన వ్యక్తం చేస్తున్న ఆయకట్టు రైతులు
- అర్ధాకలి బతుకుని ఈడుస్తున్న మత్స్యకారులు
- కాగితాలకే పరిమితం అయిన ప్రతిపాదనలు
- కంటితుడుపుగా హామీలు ఇస్తున్నా ప్రజాప్రతినిధులు



# ప్రమాదఘంటికలు మోగిస్తున్న వెంగళరావు సాగర్ ప్రాజెక్టు



రైతే రాజు,దేశానికి అన్నం పెట్టే రైతన్న సంతోషం కోసం రాష్ట్ర సర్కార్ విశేష కృషి చేస్తుందని, ప్రతి రాజకీయ పార్టీ ప్రకటనలకు,వాగ్దానాలకు పరిమితమవుతున్నాయి. ప్రతి రాజకీయ పార్టీ కూడా రైతుల కోసం ఎక్కడలేని విధంగా వారి కోసం సంక్షేమ పథకాలు అందిస్తున్నామని, వ్యవసాయాన్ని పండగలా గా మార్చాము అని ప్రతి రాజకీయ పార్టీ సొంత డోలు కొట్టుకుంటున్నారు.

**చంద్రుగొండ, సెప్టెంబర్ 19 (విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండల ప్రధాన సాగునీరు వనరులైనా సీతయి గూడెం వెంగళ రావు సాగర్ ప్రాజెక్ట్ సుమారు నాలుగు దశాబ్దాల క్రితం నిర్మించబడింది. ఈ ప్రాజెక్టు కింద చంద్రుగొండ, దామరచర్ల, సీతాయిగూడెం, ఇమ్మడి రామయ్య బంజర్, తిప్పన పల్లి, మహమ్మద్ నగర్, అయ్యన్నపాలెం, గ్రామాలకు చెందిన రైతులు కుడి, ఎడమ కాలువల కింద అధికారికంగా 2200 వేల ఎకరాలలు సాగు చేయాల్సి ఉండగా 3000 ఎకరాలులో ఈ ప్రాజెక్టు కింద ప్రధానంగా రైతులు వరి పంట ఎక్కువ సేద్యం చేస్తున్నారు.

- మిగతా 2లో

### జీవనాధారం కష్టమవుతుంది



కోతకు గురైన ప్రాజెక్టులకు శాశ్వత నిర్మాణాలు చేపట్టకపోవడంతో చేప పిల్లల పెంపకం కష్టంగా మారింది. ప్రాజెక్టు లో వేసిన చేప పిల్లలు వరద వృద్ధి కి కొట్టుకుపోవడంతో వాటి మీద ఆధారపడిన మత్స్యకారుల కుటుంబాలకు జీవనోపాధి ఇబ్బందిగా మారింది. ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లలు పంపిణీ చేసిన అలుగు కోతకు గురవడం తో వాటి పెంపకం చేయలేకపోతున్నాం. ఇప్పటికైనా అలుగు నిర్మాణానికి శాశ్వత చర్యలు చేపట్టి మా మత్స్యకారుల కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి.

– పిట్టల ప్రసాద్, మత్స్యకారుడు, సీతయ్య గూడెం)



# వల్లభిలో హత్య..

- లిఫ్ట్ అడిగి... ఇంజక్షన్ ఇచ్చి... ప్రాణాలు తీసిన అగంతకుడు
- అక్కడిక్కడే చనిపోయిన షేక్ జమాల్ సాహెబ్
- దర్యాప్తు చేస్తున్న పోలీసులు

**ముదిగొండ/ఖమ్మంప్రతినిధి, సెప్టెంబర్ 19(విజయంన్యూస్):** వల్లభిలో దారుణ హత్య జరిగింది.. అది అనూహ్య

- మిగతా 2లో

### ప్రజావాణి వినతులకు ప్రాధాన్యతనిచ్చి
# త్వరితగతిన పరిష్కరించండి

- విలేకర్ల సమావేశంలో జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్

**ఖమ్మంప్రతినిధి, సెప్టెంబర్ 19(విజయంన్యూస్):** ప్రజావాణి వినతులకు ప్రాధాన్యత నిచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వినతులు స్వీకరించారు. స్వీకరించిన వినతులను సంబంధిత శాఖ అధికారులకు పరిష్కారానికి ఆదేశాలు ఇస్తూ ఫార్వార్డ్ చేశారు. ఈ సందర్భంగా వేంసూరు చౌడవరం గ్రామం నుండి అల్లు సరిత తమ భూమి హైవేలో గ్రీన్ ఫీల్డ్ క్రింద సేకరణ చేయగా, భూమికీ మాత్రమే పరిహారం ఇచ్చారని, భూమిలో ఉన్న బోరు, కేసింగ్, మోటార్లకు నష్టపరిహారం ఇవ్వలేదని ఇప్పించగలందులకు కోరగా, కల్లూరు ఆర్డీవోకు



పరిశీలించి, చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మధిర మండలం మడిపల్లి గ్రామస్తులు

- మిగతా 3లో

vijayam_daily
vijayam_telugu
vijayam_news
విజయం

# వల్లభిలో హత్య..

(మొదటి పేజీ తరువాయి)
రితీలో ఎవరు ఊహించని రీతిలో హత్య జరిగింది.. ఎప్పుడు ఇలాంటి సంఘటన జరిగిన దాఖలాలు లేవు.. అంత కొత్తతరమైన హత్య జరిగిందంటే నమ్మాల్సిందే.. ఈ హత్య రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేకెత్తించింది. లిఫ్ట్ అడిగి.. బండి ఎక్కి క్షణాల్లో హత్య చేసి పరారైన సంఘటన సోమవారం వల్లభిలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం జిల్లా, మధిర నియోజకవర్గం, చింతకాని మండలం బొప్పారం గ్రామానికి చెందిన షేక్ జమాల్ సాహెబ్(55) వ్యవసాయం చేసుకుంటూ జీవనం గడుపుతున్నాడు. తన కూతుర్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గండ్రాయి గ్రామానికి ఇవ్వగా, ఆయన తన మోటర్ సైకిల్ పై వల్లబి మీదగా గండ్రాయి వెళ్తున్నాడు. మార్గం మధ్యలోని బాణాపురం–వల్లభి మధ్యలో గుర్తు తెలియని వ్యక్తి లిఫ్ట్ ఇవ్వమని అడగ్గా, మోటర్ సైకిల్ ఆపి ఎక్కించుకున్నాడు. అప్పటికే మాస్క్ ధరించి గుర్తు పట్టని విధంగా క్యాఫ్ పెట్టుకున్న ఆ గుర్తు తెలియని నిందితుడు బాణాపురం దాటి తరువాత వల్లభి పొలాల సమీపంలో మోటర్ సైకిల్ పై ఉన్నఆ వ్యక్తి జమాల్ సాహెబ్ కు వెనక నుంచి ఇంజక్షన్ ఇచ్చి మోటర్ సైకిల్ దిగి పరారైనట్లుగా పలువురు స్థానికులు చెబుతున్నారు..వెంటనే మరో





మోటర్ సైకిల్ ఎక్కి అక్కడ నుంచి గండ్రాయి వైపు పరారైనట్లు స్థానికులు తెలిపారు. దీంతో జమాల్ సాహెబ్ కొద్ది దూరం వెళ్లిన తరువాత బండిపై నుంచి కిందపడిపోగా ఆ రోడ్డులో ప్రయాణిస్తున్నవారు చూసి వల్లబీ, బాణాపురం ప్రజలకు సమాచారం అందించారు.



అప్పటికే నిమిషాల వ్యవధిలోనే జమాల్ సాహెబ్ అక్కడిక్కడే చనిపోయాడు. ఈ విషయం తెలుసుకున్న ముదిగొండ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలను సేకరించే ప్రయత్నం చేశారు. ఖమ్మం రూరల్ సీఐ శ్రీనివాస్ రావు, ఎస్ఐ నాగరాజు సంఘటన స్థలానికి చేరుకుని ధర్యాప్తు చేస్తున్నారు. అయితే హత్య ఎందుకోసం జరిగిందనే వివరాలు తెలియాల్సి ఉంది. ఈ హత్య విషయంలో ఇద్దరు పాత్ర ఉన్నట్లుగా స్థానికులు చెబుతుండగా, పోలీసులు అనేక కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.

### కుక్కలను చంపే ఇంజక్షన్‌తోనే హత్య..?

వల్లబిలో జరిగిన హత్య చాలా విచిత్రంగా జరిగింది. కత్తులు, గొడ్డళ్లు, రాళ్లతో మోది చంపడం చాలా చోట్ల చూశాం. లేదంటే కాల్పులు జరిగి హత్య చేస్తుంటారు.. రోడ్డు ప్రమాదాలు చేసి హత్య చేస్తుంటారు.. కానీ వల్లబీలో మాత్రం విచిత్రంగా హత్య చేశారు. కుక్కలను చంపే ఇంజక్షన్ ద్వారా హత్య చేయడం మాత్రం కచ్చితంగా కొత్త కోణమే. ఇలా కూడా మనుషులను చంపేయొచ్చా అన్న విధంగా ఈ హత్య జరిగింది. కుక్కలను చంపే ఇంజక్షన్ కూడా నిమిషాల వ్యవధిలోనే కుక్కలు, మనుషులు ఎవరైనా చనిపోతారని భావించిన నింధితులు కుక్కల ఇంజక్షన్ ను వెంచుకున్నట్లు తెలుస్తోంది. అయితే జమాల్ సాహెబ్ ను హత్య పక్కా ప్లాన్ ప్రకారం జరిగినట్లు తెలుస్తోంది. ఈ హత్య ఎలా జరిగింది..? ఎందుకు జరిగిందనే విషయాలపై ప్రజలు, పోలీసులు ఆరా తీస్తున్నారు. అయితే ఆయన సంబంధికులు హత్య చేశారా..? ప్రోఫిషనల్ కిల్లర్స్ హత్య చేశారా..? సైకో హత్య చేశారా..? అనే విషయంపై చర్చ జరుగుతోంది. అయితే సైకో హత్య చేసిందు అనడానికి మరో వ్యక్తి మోటర్ సైకిల్ పై వచ్చి ఎక్కించుకపోవడం పట్ల ఇక్కడ ఈ హత్యలో ఇద్దరు పాల్గొన్నారనే విషయం అర్థమవుతుంది.. చూడాలి మరి..ఈ హత్య ఎందుకు జరిగిందో..?

### లిఫ్ట్ ఇవ్వాలంటే భయపడుతున్న జనం

వల్లభిలో జరిగిన హత్య వివరాలు తెలుసుకున్న తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కొంత మంది ప్రజలు లిఫ్ట్ ఇచ్చేందుకు ఒకింత భయపడుతున్నట్లు కనిపిస్తోంది. సంఘటన స్థలం చూసిన వందలాధి మంది ఇక ఎవరికి లిఫ్ట్ ఇవ్వోద్దని చర్చించుకోవడం గమనర్హం. మనుషులను ఇలా కూడ చంపోచ్చా అనే ప్రచారం మాత్రం ముమ్మరంగా జరుగుతోంది. ఇదే విషయం పై సోషల్ మీడియాలో నెటిజన్లు అనేక రకాల కామెంట్స్ పెడుతున్నారు.

# ప్రమాద ఘంటికలు మోగిస్తున్న వెంగళరావు సాగర్ ప్రాజెక్ట్

(మొదటి పేజీ తరువాయి)
ప్రమాద ఘడియలు మోగిస్తున్న వెంగళ రావు సాగర్ ప్రాజెక్ట్
గడిచిన 5 సంవత్సరాల క్రితం మిషన్ కాకతీయ పథకం ద్వారా రూ. సుమారు 5.40 కోట్ల అంచనాతో కట్ట పటిష్ఠత, తూములు, కాల్వల పనులు చేశారు. గత రెండు సంవత్సరాల క్రితం వరద తాకిడి రావడంతో ప్రాజెక్టు కుడి పక్కన ఉన్న అలుగు భారీ ఎత్తున కోతకు గురైంది. ఆ సమయంలో అప్పటి జిల్లా కలెక్టర్ ఎన్ వి రెడ్డి ప్రాజెక్ట్‌ను పరిశీలించి తాత్కాలిక మరమ్మతులు నిమిత్తం రూ. 9.50 లక్షల రూపాయలు విడుదల చేసి వరద మళ్లింపు కాల్వ నిర్మించారు . గత ఏడాది ఇప్పటి జిల్లా కలెక్టర్ అనుదీప్ ప్రాజెక్ట్ ను సందర్శించి వరద మళ్లింపు పనులను పరిశీలించారు. ఈ ఏడాది వరద మళ్లింపు కై రూ. 9 లక్షలు తాత్కాలిక మరమ్మతులు కోసం మంజూరు చేశారు. ప్రాజెక్ట్ అలుగు పక్కన ఇసుకతో నింపిన బస్తాలు వేయాల్సి ఉండగా, మట్టి బస్తాలు వేసి నిధులు దుర్వినియోగం అయ్యాయని ఆరోపణలు ఉన్నాయి. ప్రతి ఏడాది తాత్కాలిక మరమ్మతుల పేరుతో లక్ష రూపాయలు దుర్వినియోగం చేస్తున్నారని, రైతులు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. ఏటా పెరుగుతున్న వరద తాకిడికి అలుగు భారీగా కోతకు గురవుతుంది. దీంతో ప్రాజెక్ట్ కుచించుకుపోతుంది. మిషన్ కాకతీయ నిధులతో చేసిన కట్ట పటిష్ఠత కోతకు గురవుతూ కాలిబాటగా మారింది. కుడి, ఎడమ కాలవలు అడుగడుగున లీకేజీ అవుతున్నాయి. ప్రాజెక్ట్‌పై అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ప్రమాదపు అంచుల్లో మారి రాబోవు రోజుల్లో కనుమరుగయ్యే అవకాశాలున్నాయి. తాత్కాలికంగా నిర్మించిన మట్టి కట్టడాలు కరిగిపోయి ప్రాజెక్టులోని కలిసిపోతున్నాయి. ప్రాజెక్టు లోతట్టు కోతకు గురై భారీ ఎత్తున గుంతలు ఏర్పడు తున్నాయి.

### ఆందోళన వ్యక్తం చేస్తున్న ఆయకట్టు రైతులు

ఆయకట్టు చివరి పొలాలకు సాగు నీరు అందించాల్సిన లక్ష్యం నీరు కారుతుంది. ప్రాజెక్టు పరిస్థితి బాగా లేకపోవడంతో ఆయకట్టు విస్తీర్ణం ప్రతి ఏటా తగ్గిపోతుంది. ఈ ఏడాది 600 ఎకరాల్లో పంట సేద్యం చేయలేదు. మహమ్మద్ నగర్, తిప్పనపల్లి, వెంగళరావు కాలనీ తదితర



గ్రామాల్లో సాగునీరు అందక పంటలు వేయలేదని బహిరంగంగా రైతులు అంటున్నారు. రైతులు ప్రాజెక్ట్ దుస్థితిపై ఫిర్యాదు చేయాలి అన్న సంబంధిత శాఖ అధికారులు అందుబాటులో లేకపోవడంతో ఎవరికి చెప్పాలో అర్థంకాక అయోమయానికి గురవుతున్నారు. ప్రతి ఏడాది వంట చివరి ఈ సమయంలో సాగునీరు అందక ఎండిపోతున్నాయని రైతులు వాపోతున్నారు. కుడి,ఎడమ కాలువలకు చిన్నచిన్న గండ్ల ను తామే పోడుచుకుంటున్నమని రైతులు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకొని శాశ్వత మరమ్మతు పనులను చేయించాలని ఆయకట్టు రైతులు కోరుకుంటున్నారు.

### ప్రాజెక్టును పట్టించుకోవడం లేదు



వెంగళ రావు సాగర్ ప్రాజెక్ట్ పనితీరు అధ్వానంగా ఉందని అధికారులకు ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా. పట్టించుకోవడం లేదు అలుగు కోతకు గురై సాగునీరు వృధాగా పోవడంతో పంట చేతికొచ్చే సమయంలో సాగునీరు పెట్టలేక నష్టపోతున్నాం. సమృద్ధిగా వర్షాలు పడుతున్నా, అలుగు నిర్మాణం చేపట్టకపోవడంతో నీరు వృధాగా పోతుంది.ప్రాజెక్టు కాలువల పరిస్థితి అధ్వానంగా మారింది. అడుగున లీకేజ్ అవుతూ నీరు వృధాగా పోతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి, అలుగు కు శాశ్వత నిర్మాణం పనులు చేయాలలి. ప్రాజెక్టుపై పంపిన ప్రతిపాదనలను మంజూరు చేసేందుకు ప్రజా ప్రతినిధులు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి.

– స్థానిక వెంకటేశ్వర్లు, ఆయుకట్ట రైతు దామరచర్ల

### అర్థాకలితో బతుకుని ఈ డుస్తున్నా మన మత్స్యకారులు

ప్రాజెక్టు పైనే ఆధారపడ్డ మత్స్యకారుల జీవనశైలి అర్థాకలితో గడుపుతున్నారు. ప్రాజెక్టు కింద సొసైటీ ద్వారా 100 కుటుంబాలు పైన చేపల పెంపకం పై కుటుంబ పోషణ చేస్తున్నారు. అలుగు కోతకు గురవడంతో ప్రాజెక్టులో వేసిన చేపలు వరద ఉధృతి కొట్టుకుపోతున్నాయి అని వారు వాపోతున్నారు. ప్రాజెక్ట్ అడుగు కు శాశ్వత నిర్మాణం చేయకపోవడంతో గత రెండేళ్లుగా తాము చేపల పెంపకం చేయలేకపోతున్నామని తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఉచితంగా చేపల పిల్లలు పంపిణీ చేసింన తమ జీవనాధారానికి ఉపయోగపడటం లేదని వారు తెలిపారు.

### కాగితాలకే పరిమితం అయిన ప్రతిపాదనలు

ప్రాజెక్ట్ అలుకు శాశ్వత నిర్మాణం కోసం ఇరిగేషన్ శాఖ అధికారులు ప్రభుత్వానికి పంపిన ప్రతిపాదనలు కాగితాలకే పరిమితమయ్యాయి. ఇరిగేషన్ శాఖ రాష్ట్ర చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ప్రాజెక్ట్ ను సందర్శించి ప్రతిపాదనలు పంపాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ క్రమంలో 5 కోట్లతో పంపిన అంచనాలను, నేడు పెరిగిన ధరల దృష్ట్యా రూ. 25 కోట్లకు చేరింది. ఆయకట్టు రైతులు అధికారులు అడగ్గా రూ. 25 కోట్లు ప్రతిపాదనలు పంపామని మంజూరు కాగానే పనులు ప్రారంభిస్తామని సమాధానం చెబుతూ కాలం వెళ్లదీస్తున్నారు అని



ఆయకట్టు రైతులు అంటున్నారు.

### కంటితుడుపుగా హామీలు ఇస్తున్న ప్రజాప్రతినిధులు

చంద్రుగొండ మండల పర్యటనకు వచ్చే ప్రజా ప్రతినిధులు ప్రాజెక్టు పరిస్థితిపై చెబుతూ ప్రతిపాదనలు పంపామని, రూ. 25 కోట్లు నిధులు మంజూరు అవుతాయని, రైతులకు ఇస్తున్న హామీలు పకటన లకై పరిమితమవుతున్నాయి. ఇటీవల అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే మండల పర్యటనకు వచ్చిన సమయంలో రైతులు ప్రాజెక్టులు నిర్మాణంపై రైతులు విన్నవించుకున్నారు. ఆ సమయంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతిపాదనలు పంపామని మంజూరు కాగానే పనులు ప్రారంభిస్తామని సమాధానం చెబుతూ కాలం వెళ్లదీస్తున్నారు అని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే ఇరిగేషన్ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించి ప్రాజెక్ట్ పరిస్థితిపై సమీక్షించాలని రైతులు కోరుకుంటున్నారు.

VijayamTV
జిల్లా స్టాఫర్లు.. నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు కావలెను
వేగవంతమైన మీడియా ..నిజాయితీ కలిగిన మీడియా కావాలని జనం కోరుకుంటున్నారు. అలాంటి ఆలోచనతోనే జనం కోసం.. నిజం కోసం..
ప్రతి వార్త ప్రజల కోసం అనే ట్యాగ్‌లైన్‌తో జనం ముందుకు వచ్చిన మా విజయం తెలుగు టీవి , యూట్యూబ్ చానల్ ను ప్రారంభించిన
అతి కొద్దిరోజుల్లోనే అత్యధిక ప్రజాదరణ పొందింది. అలాంటి దమ్మున మీడియాలో పనిచేసేందుకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాష్ట్రాల నుంచి
జిల్లా స్టాఫర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు కావలెను. ఎటువంటి టార్గెట్‌లు లేవు
ఆసక్తి కలిగిన వారు మీ రెజ్యూమ్‌ను hanumananjaiah@gmail.com పంపించగలరు.
విజయం టివి తెలుగు న్యూస్ చానల్

# పినపాకలో జోరుగా గుట్కా దందా...

## పట్టించుకోని సంబంధిత అధికారులు..

**పినపాక సెప్టెంబర్ 19 (విజయం న్యూస్):** పినపాక మండలంలోని పలు గ్రామాల్లో కిరాణా షాపుల నుండి మొదలుపెడితే పాన్ షాప్ వరకు గుట్కా విక్రయాలు విచ్చలవిడిగా జోరుగా సాగుతున్నాయి. ఈ దందా వెనక బడా బాబుల హస్తం ఉందని పలువురు బహిరంగగానే చర్చించుకుంటున్నారు. కేంద్ర,, రాష్ట్ర ప్రభుత్వాలు నిషేధిత గుట్కాలపై




ఆంక్షలు విధించిన వ్యాపారస్తులు తీరు మాత్రం మారడంలేదు ఈ గుట్కా వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయల వర్ధిల్లుతున్నాయని మండలంలోని ప్రజలు వాపోతున్నారు. అయినా సంబంధిత అధికారులకు నిమ్మకు నీరు ఎత్తనట్లు వ్యవహరిస్తున్నారని పలు ఆరోపణలు సైతం వెల్లడుగుతున్నాయి. గుట్కాలకు బానిసై యువత క్యాన్సర్ బారినపడి కొంతమంది మృత్యువాత పడ్డ సంఘటనలు మండలంలో చాలా ఉన్నాయి. గుట్కాలకు బానిసైన యువత హాస్పిటల్ లో వైద్యం చేయించుకోలేక వారి కుటుంబాలు రోడ్డున పడ్డ కుటుంబాల్లో వారి బాధలు చూస్తే వర్ణాతీతం కావాల్సిందే . రెక్కాడితే డొక్కాడని కుటుంబాలు గుట్కా తంబాకులకు బానిసలు కావడంతో ఆ కుటుంబాల్లో ఆసుపత్రిలో చూపించుకోవడానికి డబ్బులు లేక ప్రాణాలు కోల్పోయిన ఎన్నో సంఘటనలు ఉన్నాయి. ఇంత తెలిసిన సంబంధిత అధికారులు నిషేధిత గుట్కాలపై ఎందుకు చర్యలు చేపట్టడం లేదని బీద కుటుంబాలు సంబంధిత అధికారులను వేడుకుంటున్నారు. యుక్త వయసుకు వచ్చిన తన కుమారులు గుట్కాకు బానిసై చదువుపై శ్రద్ధ చూపక పోవడంతో పాటు అనారోగ్య పాలు కావడంతో ఆ కుటుంబాలాన్ని కన్నీరు మిన్నీరు అవుతున్నాయి. వారి బాధలు చూడలేక తల్లిదండ్రులు విలవిలలాడిపోతున్నారు. నిషేధిత గుట్కాలను సప్లై చేస్తున్న వారిపై తగు చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుచున్నారు.



# సమ్మెకు సహకరించండి

## కన్వీనెన్స్ డ్రైవర్‌లకు డ్రైవర్ కం ఓనర్లకు జేఏసి విజ్ఞప్తి

**మణుగూరు సెప్టెంబర్ 19 (విజయం న్యూస్):** వేతన పంపు దీర్ఘకాలిక పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మె 11వ రోజుకు చేరుకుందని సమిష్టి ప్రయోజనాలే లక్ష్యంగా జరుగుచున్న ఈ సమ్మెలో మణుగూరు ఏరియా ప్రైవేటు కన్వీనెన్స్ వాహన డ్రైవర్లు మరియు ఓనర్ కం డ్రైవర్లు కూడా సమ్మెలో పాల్గొనాలని జేఏసీ నాయకులు విజ్ఞప్తి చేశారు, సోమవారం నాడు పోలవరం రైల్వే గేట్ దీక్ష శిబిరం వద్ద వారు మాట్లాడుతూ గత 11 రోజుల నుండి సింగరేణి వ్యాప్తంగా అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను పెంచాలని మరియు కన్వేయన్స్ డ్రైవర్ లందరికీ స్కిల్డ్ వేతనాలు చెల్లించాలని, 8 గంటల పని విధానం అమలు చేయాలని, ఔట్ స్టేషన్ వెళ్తే ఔట్ స్టేషన్ అలవెన్స్ ఇవ్వాలని , కార్మికులతో పాటు వారి కుటుంబ సభ్యులందరికీ కంపెనీ హాస్పిటల్‌లో వైద్య సౌకర్యం అవుట్ పేషెంట్ ట్రీట్మెంట్ తో పాటు ఇన్ పేషెంట్ ట్రీట్మెంట్ కూడా కల్పించాలని, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత స్కీములు అమలు చేయాలని ప్రైవేట్ డ్రైవర్లకు కూడా సమాజంలో ఒక విలువ గౌరవం (స్టేటస్) ఉండాలని తదితర సమస్యల పరిష్కారానికి ఈ సమ్మె జరుగుతున్నదనీ. కానీ మణుగూరు ఏరియా కన్వేయన్స్ డ్రైవర్లు సమ్మెలో పాల్గొనకుండా విధులు నిర్వహిస్తున్నారని. ఇది అత్యంత బాధాకరం అని వారు ఆవేదన వ్యక్తం చేశారు, ఇంతకాలం డ్రైవర్ల పట్ల లేని కపట ప్రేమ ఈ సమ్మెలో మాత్రమే యాజమాన్యం ఎందుకు ప్రదర్శించిందో మిమ్మల్ని లోపరుచుకునేందుకు కొంతమంది యజమానులను నాయకులను యాజమాన్యం ఎలా మభ్యపెట్టిందో ఒక్కసారి ఆలోచించమని నాయకులు కోరారు, సమ్మె విచ్చన్నానికి పాల్పడవద్దని విజ్ఞప్తి చేశారు, ఇప్పుడు డ్రైవర్లు తీసుకునే వేతనాలు గాని,బోనస్ గాని గతంలో చేసిన ఐక్య పోరాటాల ఫలితంగా అనుభవిస్తున్నామనే విషయాన్ని గమనించమని వారు హితవు పలికారు ,..పోరాటం ఒకరిది ఫలితం మరొకరిదా అనేది సరికాదనీ. కట్టే వంకర పొయ్యి తీర్చిందన్న సామెతగా ఐక్య పోరాటంతో అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని భరోసా ఇచ్చారు.

పెనాల్టీలు పడతాయని ఆలోచించకుండా కాంటాక్ట్ కార్మికులు, ప్రైవేటు కన్వినేన్స్ వెహికల్ డ్రైవర్లు, సరుకు రవాణా డ్రైవర్లు వీల్ డోజర్ డ్రైవర్లు చేస్తున్న ఈ న్యాయబద్ధమైన చట్టబద్ధమైన సమ్మెలో, మీరు భాగస్వాములే అన్న విషయాన్ని గుర్తించి ఈ న్యాయమైన పోరాటంలో కన్వేయన్స్ డ్రైవర్లు మరియు డ్రైవర్ కం ఓనర్లు తప్పకుండా ఈరోజు నుండి ఐనా తప్పకుండా సమ్మెలో పాల్గొనాలని జేఏసీ నాయకులు కోరారు, సమ్మె నేపథ్యంలో కూనవరం రైల్వే గేటు వద్ద సమ్మె దీక్ష శిబిరానికి ఐఎఫ్ టీ యు రాష్ట్ర కార్యదర్శి కె సూర్యం, సి ఐ టి యు రాష్ట్ర నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు, పాలడుగు భాస్కర్, ఏ జే రమేష్,బి మధు, పాల్గొని కాంట్రాక్ట్ కార్మికుల నిర్దేశించి మాట్లాడి వారికి మద్దతు ప్రకటించారు, సమస్య పరిష్కారం అయ్యేంతవరకు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ నాయకులు మిడిదొడ్ల నాగేశ్వరరావు, గద్దల శ్రీనివాసరావు, ఆర్ మధుసూదన్ రెడ్డి, అక్కి నరసింహారావు, వెలగపల్లి జాన్, గౌనీ నాగేశ్వరరావు, ,మంగీలాల్, ఎండి గౌస్, ఉప్పు తల నరసింహారావు, పొదిలి వీరభద్రం,దుగ్యాల సుధాకర్, ఎం సంతోష్, అమృత రావు లు పాల్గొనగా రిలే నిరాహార దీక్షలో ఈరోజు కూర్చున్నవారు రావూరి ముత్తమ్మ, సీత, షేక్ ఇమామ్, బి, ఎల్లమ్మ, నాగమణి, సత్యవతి, అనసూయ, రాణి ,అచ్చమ్మ ,జ్యోతి, గట్టమ్మ ,తులసి, రుక్మిణి, సీత, లక్ష్మీ, సక్కుబాయి, సరోజిని, మంగ ,స్వరూప, రాధా, ముత్తమ్మ, వెంకటరమణ, సూరమ్మ లతా వెంకట నరసమ్మ, ప్రవీణ్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు. ఈరోజు మధ్యాహ్నం సహపంక్తి భోజనాలకు సింగరేణి రైల్వే కాంట్రాక్ట్ కార్మికులు,టిడిపి పట్టణ నాయకులు వాసిరెడ్డి చలపతిరావు ,వెంకటేశ్వర్లు కుటుంబరావు ,ప్రసాద్ తదితరులు ఆర్థిక సహాయం అందజేశారు,

విలేకర్లు కావలెను

www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది

అతితక్కువ కాలంలో సంచలన కథనాలతో
నిఖార్సైన వార్తలతో ఏపార్టీకి, ప్రభుత్వాని కొమ్ముకాయకుండా
ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న
విజయం దిన పత్రికలో పనిచేసేందుకు
మండల, నియోజక వర్గ స్థాయిలో సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల
కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత,
ఓర్పు నేర్పు కలిగి, అవినీతి అక్రమాలకు దూరంగా ఉండాలి.
యాడ్స్ టార్గెట్ లేవు.. యాడ్స్ ఇచ్చేవారికి అత్యధిక కమీషన్.
ఆసక్తి గల వారు సంప్రదించగలరు.
hanumananjaiah@gmail.com
సీనియర్లకు ప్రాధాన్యత, కొత్తవారికి అవకాశం

ఖాళీల వివరాలు :
ఖమ్మం టౌన్, ఖమ్మం రూరల్, ఖమ్మం క్రైమ్,
ఖమ్మం వ్యవసాయం, క్రీడల విభాగం
నేలకొండపల్లి, రఘునాధపాలెం,
కొణిజర్ల, మధిర, చింతకాని,
బోనకల్, ముదిగొండ,
ఎర్రుపాలెం, సత్తుపల్లి, పెనుబల్లి,
వేంసూర్, వైరా, జూలూరుపాడు,
ఆర్సీఇన్‌చార్జ్‌లు: వైరా, పాలేరు, ఖమ్మం, మధిర.

సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565.

# ప్రజావాణి వినతులకు ప్రాధాన్యతనిచ్చి త్వరితగతిన పరిష్కరించండి

(మొదటి పేజీ తరువాయి)



సాదా బైనామా ద్వారా ఉన్న భూమిని పట్టేదార్ పాస్ పుస్తకాల్లో నమోదుకు కోరగా, మధిర తహసీల్దార్ కు పరిశీలనకు కలెక్టర్ ఆదేశించారు. స్థానిక సారధి నగర్ 48వ డివిజన్ నుండి కావేటి స్వప్న, తనకు డబల్ బెడ్ రూం ఇల్లు మంజూరుకు కోరగా, ఖమ్మం అర్బన్ తహసీల్దారకు చర్యలకై కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం కొత్త బస్టాండ్ నుండి కె. సీత తాను ఒంటరి మహిళనని, ఆసరా పెన్షన్ మంజూరుకు కోరగా విచారించి, చర్యలు తీసుకుంటామన్నారు. ఎర్రుపాలెం మండలం మోలుగుమాడు గ్రామం నుండి వేపూరి గోపాల్ రావు రేషన్ కార్డులో కుటుంబ సభ్యుల నమోదుకు కోరగా,జిల్లా పౌరసరఫరాల అధికారిని చర్యలకై ఆదేశించారు. కామేపల్లి మండల కేంద్రం నుండి ఎస్కె. దాదాసాహెబ్ తన కుమారుడు ఎస్కె, షరీఫ్ పుట్టుకతో అంధుడని, ఉపాధికల్పనకు కోరగా, జిల్లా సంక్షేమ అధికారిని చర్యలకై కలెక్టర్ ఆదేశించారు. కొండ్రుపాడు గ్రామం సూరయ్య బంజార తాండ నుండి ధర్మసోతు భూలి రైతు భీమా మంజూరుకు కోరగా, జిల్లా వ్యవసాయ అధికారిని చర్యలకై కలెక్టర్ ఆదేశించారు. వినతులు పెండింగ్ లేకుండా చూడాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు స్నేహాలత మొగిలి, ఎన్.మధుసూదన్,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పినపాక నియోజకవర్గంలో మాజీ ఎంపీ పొంగులేటి సుడిగాలి పర్యటన

- ఏ కష్టమొచ్చినా మేమున్నామంటూ కార్యకర్తలకు భరోస....
- ఆప్యాయతను పంచుతూ... ధైర్యం చెబుతూ...
- అధైర్య పడొద్దంటూ పలు కుటుంబీకులకు పరామర్శ....
- ఆత్మీయ స్వాగతం పలికిన టిఆర్ఎస్ శ్రేణులు....

**మణుగూరు, సెప్టెంబర్ 19 (విజయం న్యూస్):** ఖమ్మం మాజీ ఎంపీ, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోమవారం పినపాక నియో జకవర్గంలో సుడిగాలి పర్యటన చేశారు. ఏ కష్టం వచ్చినా మేమున్నా మంటూ కార్యకర్తల కుటుంబాలలో బరోసా నింపారు.ఏ కష్టం వచ్చినా నేనున్నా. ధైర్యం కోల్పోవద్దు అంటూ బాధిత కుటుంబీకులకుభరోసానిచ్చారు. ఆ కుటుంబాలను అక్కున చేర్చుకొని ఆత్మస్థైర్యం నింపారు. కుటుంబ సభ్యులను పేరుపేరున పలకరిస్తూ వారి



యోగక్షేమాలు అడిగితెలుసుకున్నారు.జిల్లా సరిహద్దు ప్రాంతమైన బ్రాహ్మణపల్లి చెక్ పోస్ట్ వద్ద పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, పార్టీ సీనియర్ నాయకులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య ఆధ్వర్యంలో పార్టీ ప్రజాప్రతి నిధులు, టిఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు పూల దండలతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. అక్కడి నుండి భారీ కాన్వాయ్ తో నియోజకవర్గంలో అడుగుపెట్టిన పొంగులేటి చెగర్శల,జనంపేట, కొత్త గుంపు,భూపతి రావు పేట,వెంకట్రావుపేట, విప్పల గుంపు, ఐలపురం గ్రామాలలో పర్యటించి, బాధిత కుటుంబాలను పరామర్శించారు. మండలంలోని చెగర్శల గ్రామంలో పర్యటించి బెజవాడ పార్వతమ్మ మరణించిన విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పి ఆర్థికసహాయం అందించారు. వెంకట్రావుపేట





గ్రామంలో పొనగంటి తిరుమలరావును మర్యాదపూర్వకంగా కలుసుకొని వారిఇంటతేనేటివిందులోపాల్గొన్నారు.సింగిరెడ్డిపల్లిగ్రామంలో పర్యటించిన అయన గుంటుపల్లి బిక్షపతి ఆనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకుని వారి నివాసానికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పి ఆర్థిక సహాయం అందించారు. మద్దులగూడెంలో ఐతంరాజు సంతోష్-స్వప్న కొత్తజంటను ఆశీర్వదించి వారికి నూతన వస్త్రాలు అందించిఆశీర్వదించారు.మండలంలోని జానంపేట(కొత్తగుంపు)గ్రామంలోపర్యటించిపాటిబండ్లసత్యనారాయణ,ఆనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకుని వారి నివాసానికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకుని ధైర్యంచెప్పారు.
విప్పలగుంపు గ్రామంలో పర్యటించి మద్దెల ధనలక్ష్మి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పి ఆర్థిక సహాయం అందించారు. భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన పర్యటనను కొనసాగించారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటనలో పినపాక నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరిబ్రహ్మన్న,అశ్వాపురం ఎంపీపీ శ్రీమతి ముత్తినేని సుజాత, ఎంపీటీసీ కమటం నరేష్, టీఆర్ఎస్ నాయకులు వాసు, తమ్మిశెట్టి సాంబశివ రావు, చింతల కృష్ణ,రాజు, ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు భారీగా పాల్గొన్నారు.

# మునుగోడులో బిజెపి,టీఆర్ఎస్‌లను ఓడించాలి

- ప్రతి పౌరుడిపై రూ.2.25 లక్షల అప్పు మోపిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు
- నీళ్ళు రాకుండా అడ్డుకున్న టిఆర్ఎస్ ప్రభుత్వం
- రాష్ట్ర, జాతీయ రాజకీయాలకు మునుగోడు దిక్సూచి అవ్వాలి.
- మునుగోడు గడ్డ ఇప్పటికి ఎప్పటికి కాంగ్రెస్ అడ్డ
- మండల సమన్వయ కమిటీ సమావేశంలో సిఎల్పీ నేత భట్టి విక్రమార్క

**ఖమ్మంప్రతినిధి, సెప్టెంబర్ 19(విజయంన్యూస్):** దేశ సంపదను అమ్ముతూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ నియంతృత్వ పోకడలతో దేశాన్ని ఏలుతున్న బిజెపిని మునుగోడులో ఓడించి ఇక ప్రజా వ్యతిరేక పాలన చాలు అన్న సందేశాన్ని మునుగోడు ప్రజలు దేశానికి ఇవ్వాలని సిఎల్ పి నేత భట్టి విక్రమార్క కోరారు. 8 సంవత్సరాలుగా తెలంగాణ సంపదను టిఆర్ఎస్ పాలకులు దోపిడీ చేయడమే కాకుండా ఐదు లక్షల అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాళ తీయించారని అన్నారు. మిషన్ భగీరథ, చెరువుల పూడిక తీత పేరిట రాష్ట్రంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన అప్పులతో ప్రతి పౌరుడిపై తలసరి అప్పు రూ.2.25 లక్షలు భారం మోపారన్నారు. అప్పులు చేసి తెలంగాణను దివాలా తీయించడానికేనా? కొట్లాడి తెలంగాణ తెచ్చుకుంది ఇందుకేనా అని నిలదీశారు. ధరల పెరుగుదలతో దేశ ప్రజలు ఆందోళన చెందుతున్నారే తప్పా ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నారని, కానీ మునుగోడు ప్రజలకు బ్రహ్మాస్త్రంగా ఉన్న ఓటుతో వారికి బుద్ధి చెప్పాలని తెలిపారు. నీళ్ళు రాకుండా అడ్డుకున్న టిఆర్ఎస్ ప్రభుత్వం ఎస్ఎల్బిసి టన్నెల్ సొరంగం పనులు పూర్తి చేయకుండా మునుగోడు ప్రాంతానికి నీళ్ళు రాకుండా టిఆర్ఎస్ ప్రభుత్వం అడ్డుకుందన్నారు. కాంగ్రెస్ హయాంలో ప్రారంభించిన ఈ ప్రాజెక్టును అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం గత ఎనిమిది సంవత్సరాలుగా పూర్తి చేయకపోవడం వివక్షతకు నిదర్శనమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే పెండింగ్లో ఉన్న అన్ని ప్రాజెక్టులను పూర్తి చేసి కృష్ణా నదిలో ఉన్న నీళ్లను పొలాల్లోకి గలగల పారించే వాళ్ళమని తెలిపారు. కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని టిఆర్ఎస్ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఓటు వేస్తేనే ప్రజా సమస్యలు పరిష్కారం



అవుతాయన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికార అహంకారంతో మీడియాను గుప్పిట్లోకి తీసుకొని భయపెట్టో.. ప్రలోభ పెట్టో... వారికి అనుకూలంగా ప్రచార ఆర్భాటం చేసుకుంటున్నాయని, ఆ ప్రచారాన్ని చూసి ప్రజలు మోసపోవద్దని సూచించారు.

**మునుగోడు దిక్సూచి కావాలే..**

రాష్ట్ర, జాతీయ రాజకీయాలకు మునుగోడు ఎన్నికలు దిక్సూచి కావాలన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తే వచ్చే సాధారణ ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందన్న సంకేతాన్ని మునుగోడు ఓటర్లు ఈ రాష్ట్రానికి ఇవ్వాలన్నారు. మద్యం ప్రలోభాలకు ఓటును వృధా చేయొద్దని, ప్రజా సంక్షేమ రాజ్యానికే మీ ఓటును బ్రహ్మాస్త్రంగా ఉపయోగించాలన్నారు. కాంగ్రెస్ సిద్ధాంత భావజాలమే ప్రజలను ఆకర్షిస్తుందని, ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తుందన్నారు. ఎమ్మెల్యే సీతక్క, మాజీ ఎమ్మెల్యే విజయ రమణా రావు, మాజీ ఎమ్మెల్సీలు ప్రేమ్ సాగర్‌రావు, పోట్ల నాగేశ్వరరావు, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరు వెంకట్, రంగారెడ్డి డిసిసి అధ్యక్షులు నర్సిరెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నెమిండ్ల శ్రీనివాస్, సత్యనారాయణ రావు, రాయల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## గ్రూప్ 1 పరీక్ష నిర్వహణకు
# ఏర్పాట్లు చేపట్టాలి

**-టిఎస్పిఎస్సి చైర్మన్ జనార్దన్ రెడ్డి**

**ఖమ్మం, సెప్టెంబర్ 19:** అక్టోబర్ 16వ తేదీన నిర్వహించే తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్- 1 పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసి, పకడ్బందీగా నిర్వహించాలని టి.ఎస్.పి.ఎస్.సి. చైర్మన్ జనార్దన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గ్రూప్-1 పరీక్ష నిర్వహణకు సంబంధించి జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పరీక్ష కేంద్రాలలో అన్ని విధాల ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. చీఫ్ సూపరింటెండెంట్ లు, ఫ్లయింగ్ స్క్వాడ్, ఇన్విజిలేటర్లు, సంబంధిత ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో సిసి కెమెరాల ఏర్పాటు పూర్తి చేయాలన్నారు. ఆయా కేంద్రాల్లో అవసరమైన తాగునీటి వసతి, విద్యుత్ సౌకర్యంతో పాటు అవసరమైన ఇతర అన్ని వసతులు కల్పించాలని అన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, జిల్లా 69 పరీక్షా కేంద్రాలు ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు. సుమారు 17,356 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల సందర్శన చేసి ఏర్పాట్లను చేయనున్నట్లు ఆయన అన్నారు. పరీక్ష కేంద్రాల్లో వసతులకు సంబంధించి ఆయా కేంద్రాల నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేస్తామని, పరీక్షను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపడతామని తెలిపారు. ఈ జూమ్ కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, కలెక్టరేట్ ఏవో మదన్ గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు సేవలను ఖాతాదారులు
# సద్వినియోగం చేసుకోవాలి

- ఎంపీపీ దొడ్డ, ఏపీజీవీబీ బ్యాంకు మేనేజర్ శివ సతీష్.

**తల్లాడ సెప్టెంబర్ 19 విజయం న్యూస్:** ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస బ్యాంక్ తల్లాడ శాఖ అందిస్తున్న సేవలను ఖాతాదారులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని తల్లాడ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం రాత్రి బాలంపేట గ్రామపంచాయతీలో జరిగిన సమావేశంలో బ్యాంకు ఖాతాదాలను ఉద్దేశించి ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు,బ్యాంకు మేనేజర్ శివ సతీష్ మాట్లాడుతూ ప్రభుత్వం నుండి



ప్రధానమంత్రి జీవనజ్యోతి ప్రధానమంత్రి జీవన సురక్ష పథకాల ద్వారా ఖాతాదారులకు అందుతున్న ఇన్సూరెన్స్ ను సద్వినియోగం చేసుకోవాలని ఖాతా ఉన్న ప్రతి ఒక్కరూ బ్యాంకు మిత్ర ద్వారా ఇన్సూరెన్స్ లో చేరాలని సూచించారు.రైతులు తీసుకున్న రుణాలను సంవత్సరం లోపు కడితే అధిక వడ్డీ పడకుండా ఉంటుందని రైతులు గమనించి తీసుకున్న అప్పు తారీకు గుర్తుంచుకొని ఒకరోజు ముందుగా వస్తే సంవత్సరంలోపు వడ్డీ ఏడు శాతం మాత్రమే పడుతుందని సంవత్సరం దాటితే అధిక వడ్డీ పడటం వల్ల రైతులు నష్టపోతున్నారని రుణమాఫీ పేరుతో చాలామంది రైతులు తీసుకున్న క్రాఫ్ లోను రెన్యువల్ చేయించుకోవడంలేదని తక్షణమే రైతులందరూ రెన్యువల్ చేయించుకోవాలని బ్యాంకు మేనేజర్ సూచించారు. ఈ అవగాహన సదస్సుకు బాలంపేట సర్పంచ్ కోసూరి వెంకట నరసింహారావు ఉపసర్పంచ్ పూర్ణకంటి వెంకటేష్ ఖాతాదారులు గజ్జల మోహన్ రావు,నంద్యాల పుల్లయ్య, కోసూరు నాగయ్య, చిట్టెం వీరయ్య, పడాల రంగయ్య, డాక్రా మహిళలు హాజరయ్యారు.



## ఏన్కూరులో భారీ వర్షం

**ఏన్కూరు, సెప్టెంబర్ 19(విజయం న్యూస్):** మండల వ్యాప్తంగా గత రెండు రోజుల నుంచి ఎడతెరిపి లేని వర్షం కురుస్తుంది. సోమవారం ఉదయం నుంచి రాత్రి వరకు భారీ వర్షం కురవడంతో అంతర్గత రోడ్లు జలమయమయ్యాయి. వంటచేలలు నీళ్లు నిలిచిపోయాయి. వర్షాల వల్ల పత్తి పూత పెద్దలు రాలిపోతున్నాయని రైతులు వాపోతున్నారు. మిగతా పంటలకు వర్షం ఉపయోగపడుతుందని తెలిపారు.

## పోరాటాల ఫలితమే గిరిజనులకు రిజర్వేషన్

- ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపిన జిల్లా అధ్యక్షులు దశరథ్ నాయక్.

**తల్లాడ సెప్టెంబర్ 19 విజయం న్యూస్:** పోరాటాల ఫలితంగానే తెలంగాణ ముఖ్యమంత్రి స్పందించి గిరిజనులకు10 శాతం రిజర్వేషన్ అమలు చేస్తానని



చెప్పడం జరిగింది అని లంబాడీ హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ధర్మసోత్ దశరథ్ నాయక్ సీఎంకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదే తరహాలో దళితబంధుతో పాటు గిరిజన బంధు కూడా ఇస్తానని చెప్పడం చాలా సంతోషకరం అన్నారు. గిరిజనులు ఎదుర్కొంటున్న పోడు భూముల సమస్యను అతి త్వరలో తిరిగి పరిష్కరిస్తానని చెప్పడం చాలా సంతోషకరం అన్నారు. 26 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం చేసిన లంబాడి హక్కుల పోరాట సమితి మా జాతీయ అధ్యక్షుడు లంబాడీల ఆరాధ్య దేవుడు దాసు రామ్ నాయక్ కి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు లంబాడీల ముద్దుబిడ్డ గూగులోతు రాజేష్ నాయక్ కి లంబాడి హక్కుల పోరాట సమితి జాతీయ కమిటీకి, రాష్ట్ర కమిటీకి ఖమ్మం జిల్లా కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఏన్కూరులో ఎక్సైజ్ దాడులు

**ఏన్కూరు, సెప్టెంబర్ 19(విజయం న్యూస్):** ఏన్కూరు మండలంలో పలు గ్రామాల్లో సోమవారం డిప్యూటీ కమిషనర్ ఉత్తర్వులు మేరకు ఖమ్మం అసిస్టెంట్



కమిషనర్ ఆదేశానుసారం ఎన్ఫోర్స్మెంట్, డిటిఎఫ్, సింగరేణి అధికారులు సారా స్థావరాలపై దాడులు నిర్వహించారు. రెండు లీటర్ల సారం స్వాధీనం చేసుకొని, 50 లీటర్ బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. ఒకరిపై కేసు నమోదు చేశారు. ఈ దాడుల్లో ఎస్సైలు ఎస్.కె.మూషబర్ అహ్మద్, ఎల్.అచ్చారావు బి.వెంకటరమణ, సిబ్బంది పాల్గొన్నారు.

# దేశాన్ని నాశనం చేస్తున్న మోడీ!

- దేశ భక్తి ముసుగులో ప్రజలపై భారాలు
- మతోన్మాదుల ఓటమే లక్ష్యం!
- సిపియం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని

**ఖమ్మం, సెప్టెంబర్ 19(విజయంన్యూస్):** బిజెపి మతోన్మాద,అరాచాక పాలనకు వ్యతిరేకంగా పోరాడే ప్రగతి శీల, లౌకిక, ప్రజాస్వామ్య పార్టీలతో కలిసి పనిచేయడానికి తాము సిద్ధం గా ఉన్నామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం స్పష్టం చేశారు. బిజెపిని ఓడించాల్సిన అవసరం ఉన్నదని వివరించారు. సోమవారం స్థానిక మంచికంటి హాల్ నందు సిపియం రాష్ట్ర కమిటీ సభ్యులు పోన్నం వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ పోరాటాన్ని హిందూ -ముస్లీం ఘర్షణ గా వక్రీకరించి ప్రజల్లో మతోన్మాద బీజాలు నాటేందుకు బిజెపి ప్రయత్నిస్తున్నారని తమ్మినేని ఆగ్రహం వ్యక్తం చేశారు. మతోన్మాదాన్ని ప్రేరేపిస్తూ, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న బిజెపి తమకు ప్రథమ శత్రువని దాన్ని ఓడించడమే తక్షణ రాజకీయ అవసరమని స్పష్టం చేశారు. దేశంలో నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను సరళీకృత ఆర్థిక విధానాల పేరుతో ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ వాటికి కేటాయించాల్సిన బడ్జెట్ ను దశలవారీగా తగ్గిస్తూ నష్టాల పేరుతో ప్రైవేటు వ్యక్తులకు ఉదారంగా అమ్మేస్తున్నారని. ప్రభుత్వ రంగ సంస్థల్ని అమ్మడం కోసమే మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయడం దుర్మార్గమన్నారు. కేంద్ర మంత్రులు రిజ ర్వేషన్ల వల్ల ప్రభుత్వ రంగ సంస్థలు నిర్వీర్యం అయ్యాయని కుంటి సాకులు చెప్తున్నారు. కానీ



రిజర్వేషన్ల వల్ల ఏ ఒక్క ప్రభుత్వ రంగ సంస్థ దివాలా తీయలేదని ,కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల వల్లనే ప్రభుత్వ రంగ సంస్థలు నిర్వీర్యం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచీకరణలో భాగంగా సరళీకరణ, ఆర్థిక విధానాలు మూలంగా సహజవనరులను కారుచౌకగా దారాదత్తం చేస్తూ ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలకు కేంద్ర ప్రభుత్వం ఊడిగం చేస్తుందన్నారు. ఈ విధానాలను ప్రజలు ముక్తకంఠంతో వ్యతిరేకించాలని, ప్రభుత్వరంగ సంస్థలను కాపా డాలని, అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు జరపాలని, నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి. సుదర్శన్ రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు పోన్నం వెంకటేశ్వరరావు, యర్రా శ్రీకాంత్, మాచర్ల భారతి, జిల్లా కార్యవర్గ సభ్యులు బుగ్గవీటి సరళ, కళ్యాణం వెంకటేశ్వరరావు, బండి రమేష్, వై విక్రం, భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు,చింతల చెర్వు కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# అందరివాడు నామ

- సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో రైతు బంధు సమన్వయ సమితి జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు

**ఖమ్మం, సెప్టెంబర్ 19(విజయంన్యూస్):** టీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు పేదల పాలిట ఆపద్బాంధవుడు ...అందరివారని రైతు బంధు సమన్వయ సమితి జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఖమ్మం ఎంపీ క్యాంప్ కార్యాలయంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ నియోజక వర్గానికి చెందిన 8 మంది లబ్దిదారులకు మంజూరైన రూ.3,86,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా నల్లమల మాట్లాడుతూ ఎంపీ నామ పేదల పక్షపాతి అని అన్నారు.

మొదటి నుంచి కూడా ఎంపీ నామకు బడుగు, బలహీన వర్గాలంటే అమితమైన అభిమానం ఉందన్నారు. అందుకే ఆయా వర్గాల వారు తమకు ఈ సమస్య ఉందీ అని చెప్పుకోగానే వెంటనే స్పందించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవడం నామ నైజమని తెలిపారు. సీఎంఆర్ఎఫ్ , ఇతర సమస్యల పరిష్కారానికి సంబంధించి నామ అందిస్తున్న సేవలు అమోఘమన్నారు. ప్రత్యేక చొరవ తీసుకుని, సీఎం కేసీఆర్ తో ఉన్న సాన్నిహిత్యంతో పేదలకు పెద్ద ఎత్తున ఆర్థిక సాయం



మంజూరు చేయిస్తూ అన్ని వర్గాల ఆదరాభిమానాలను చూరగొంటున్నారని నల్లమల అన్నారు. అనారోగ్యంతో ఆస్పత్రుల్లో చేరి చికిత్స చేయించుకునేందుకు పేదలకు నామ అందిస్తున్న ఆర్థిక భరోసా, సహకారం మాటల్లో చెప్పలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కనకమేడల సత్యనారాయణ. చంద్రుగొండ మండలం గుంపెన సొసైటీ ఉపాధ్యక్షులు నల్లమోతు వెంకటనారాయణ, అన్నపురెడ్డిపల్లి మండల టీఆర్ఎస్ నాయకులు వీరబోయిన వెంకటేశ్వర్లు, చంద్రుగొండ మండల సోషల్ మీడియా విభాగం అధ్యక్షులు వంకాయలపాటి. బాబూరావు, యూత్ నాయకులు బడికెల శ్రావణ్ కుమార్, తిప్పన పల్లి మాజీ సర్పంచ్ గుగులోత్ రమేశ్, నయ్యద్ యాకూబ్, నామ సేవా సమితి నాయకులు చీకటి రాంబాబు, రాజేశ్, కృష్ణప్రసాద్, హరీష్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# పేద కుటుంబాలలో వెలుగులు నింపడమే సీఎం కేసీఆర్ ధ్యేయం

- బూర్గంపాడు మండల జడ్పీటిసి కామిరెడ్డి శ్రీలత

**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 19(విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం లో రేగా కాంతారావు ఆదేశాల మేరకు, సోమవారం నాడు మండల పరిధిలోని కృష్ణ సాగర్, ముసలిమడుగు, నకిరి పేట, లక్ష్మీపురం,వేపల గడ్డ, పలు గ్రామాలలో విస్తృతంగా పర్యటించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సుమారు 12 మంది లబ్ధిదారులకు 12 లక్షల విలువగల చెక్కులను వారి నివాసాలకు వెళ్లి పంపిణీ చేసిన బూర్గంపాడు మండల జడ్పీటిసి కామిరెడ్డి శ్రీలత. ఈ సందర్భంగా బూర్గంపాడు మండల జడ్పీటిసి కామిరెడ్డి శ్రీలత మాట్లాడుతూ పేద కుటుం బాలలో వెలుగులు నింపడమే సీఎం కేసీఆర్ ధ్యేయమని అన్నారు. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకంతో రూ.100,116/- ఆర్థిక సాయం అందిస్తున్నామన్నారు.

సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడా లేనటువంటి అనేక పథకాలు తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్నారని రైతుబంధు రైతు బీమా ఇవే కాక అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు, పేదల కష్టాలు దగ్గర దగ్గర నుండి చూసిన సీఎం కేసీఆర్ అధికారంలోకి వచ్చిన వెంటనే అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పేద కుటుంబాలలో వెలుగులు నింపుతున్నారని అన్నారు. ప్రభుత్వ పథకాలు లబ్ధి పొందిన లబ్ధిదారులంతా మరింత మంది అర్హులకు పథకం యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. కృషి చేయాలని తెలిపారు, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకం పేద మధ్యతరగతి కుటుంబాల ఆడబిడ్డల పెండ్లిలకు కొండంత అండగా నిలుస్తుందని అన్నారు, ఆడబిడ్డల పెండ్లిల్లా తల్లిదండ్రులకు భారం కావొద్దనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ ఈ పథకం ప్రవేశపెట్టారు అన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రోత్స సంక్షేమ పథకాలను టిఆర్ఎస్ ప్రభుత్వం



అమలు చేస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బూర్గంపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పోడియం ముత్యాలమ్మ, కృష్ణ సాగర్, ముసలిమడుగు, లక్ష్మీపురం, వేపలగడ్డ, నకిరేపేట, సర్పంచ్ లు కే. వెంకటేశ్వర్లు, కే వెంకటరమణ, ఎస్ నాగమణి, వెంకటేశ్వర్లు, చిన్న అబ్బాయి, టిఆర్ఎస్ పార్టీ ఎస్టి సెల్ మండల అధ్యక్షులు రాఘవులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉండేటి గోవర్ధన్, రమేష్, స్థానిక టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజా ప్రతినిధులు పార్టీ ముఖ్య నాయకులు, స్థానిక యువత తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమ్మెకు మద్దతుగా బందుకు పిలుపునిచ్చిన అఖిలపక్షం....

**మణుగూరు రూరల్ సెప్టెంబర్ 19 (విజయం న్యూస్):** సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమ్మె కు మద్దతుగా ఈ నెల 21వ తేదీ మణుగూరు పట్టణ బంద్ కు సహకరించాలని వాణిజ్య వ్యాపార వర్గాలకు, అఖిలపక్ష రాజకీయ పార్టీల , కార్మిక , కుల, సంఘాలకువిజ్ఞప్తి. గత 11 రోజులుగా తమ హక్కుల కోసం నిరవధిక సమ్మె చేస్తున్న సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమ్మెకు మద్దతుగా ఈనెల 21వ తేదీ బుధవారం నాడు మణుగూరు పట్టణ బంద్ కు సహకరించాలని విద్య , వాణిజ్య వ్యాపార ,చిరు వ్యాపారులు నూటికి నూరు శాతం బంద్ లో పాల్గొనాలని మణుగూరు ప్రాంత అఖిలపక్ష రాజకీయ పార్టీల నాయకులు ,కార్మిక ,కుల సంఘాల నాయకులు కోరారు. సోమవారం ఉదయం స్థానిక సిపిఎం కార్యాలయంలో జేఏసీ నాయకులు మిడిదొడ్ల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన అఖిలపక్ష రాజకీయ పార్టీల, కార్మిక సంఘాల, కుల సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో నాయకులు మాట్లాడారు. సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల వేతన పెంపు ఇతర దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరిస్తామని ఫిబ్రవరి 9వ తేదీ డి ఎల్ సి సమక్షంలో సింగరేణి యాజమాన్యం చేసుకున్న వ్రాతపూర్వక ఒప్పందాన్ని ఉల్లంఘించిన నేపథ్యంలో సమస్యలు పరిష్కరించమని కోరుతూ సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె ఈరోజు 11వ రోజుకు చేరుకుందనీ ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం కానీ, సింగరేణి యాజమాన్యం గాని, సమస్య పరిష్కారానికి చొరవ చూపని పరిస్థితి . ఈ నేపథ్యంలో కాంటాక్ట్ కార్మికుల నిరవధిక సమ్మెకు సంఘీభావంగా ఈనెల 21వ తేదీ అనగా బుధవారం నాడు మణుగూరు పట్టణ బంద్ నిర్వహించాలని ఏరియా అఖిలపక్ష రాజకీయ పార్టీలు ఈరోజు ఏకగ్రీవంగా తీర్మానించారు. మన ప్రజాస్వామిక నిరసనలు ప్రభుత్వాన్ని కదిలించే విధంగా మీ వంతు కర్తవ్యం గా 21వ తేదీ బుధవారం మణుగూరు పట్టణ మరియు అర్బన్ బందుకు సహకరించి బందులో పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. జిల్లా నాయకులు మిడిదొడ్ల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో సీపీఎం రాష్ట్ర నాయకులు నెల్లూరి నాగేశ్వర రావు, కొడిశాల రాములు,సిపిఐ మండల కార్యదర్శి జంగం మోహన్ రావు, పట్టణ కార్యదర్శి దుగ్యాల సుధాకర్, ఏ ఐ టి యు సి జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ లక్ష్మీనారాయణ, సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎస్కే సర్వర్, సిపిఐ పార్టీ అనుబంధ కార్మిక సంఘం ఏ ఐ టి యు సి అక్కి నరసింహారావు, కాంగ్రెస్ పార్టీ నుండి మండల ఉపాధ్యక్షులు పులిపాటి పాపారావు, మహిళా మండల అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య ,జిల్లా నాయకులు భోగినేని వరలక్ష్మి , సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు గౌని నాగేశ్వరరావు, ఐ ఎఫ్ టి యు ఏరియా నాయకులు మాంగిలాల్,సిపిఐ ఎంఎల్ ప్రజాపందా జిల్లా కమిటీ సభ్యులు ఎండి గౌస్,టిడిపి నాయకులు వట్టం నారాయణ దొర, వాసిరెడ్డి చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో దీక్షలో కూర్చున్న నాయకులు

- **32వ రోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు**

**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 19(విజయం న్యూస్):** బూర్గంపాడు మండలంలోని గోదావరి వరద బాధిత గ్రామాలను పోలవరం ముంపు గ్రామాలుగా గుర్తించి 2013 భూసేకరణ చట్టం ప్రకారం ఆర్ %ఒ%ఆర్ పరిహారం అందించాలని లేదా పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని నిలిపివేయాలని సాగుతున్న నిరవధిక రిలే నిరాహార దీక్షలు నేటికి 32వ రోజుకు చేరుకున్నాయి. బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం దీక్షలో కూర్చున్న నాయకులు నియోజకవర్గ అధ్యక్షులు ఇర్పా రవికుమార్,జిల్లా మహిళా కన్వీనర్ వీణ,నియోజకవర్గ మహిళా కన్వీనర్ సాధన, జిల్లా ప్రధాన కార్యదర్శి జున్ను రవికుమార్,కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు జయంత్,భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షుడు వీరస్వామి,కేసు పాక కృష్ణ, దామోదర దాము,ఎస్.కె గౌస్యబేగం,ఎస్.కె రహి మున్నీసాబేగం,శనగ గోపయ్య, నరేష్, జక్కం దామోదరం తదితరులు.

దీక్షలో కూర్చున్న వారికి జేఏసీ కన్వీనర్ కే.వి రమణ, ప్రధాన కార్యదర్శి దామర శ్రీను వారికి పూలమాలలు అందించి దీక్షను ప్రారంభించారు.బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కమిటీ నుండి బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి దీక్షలో కూర్చుని సంఘీభావం ప్రకటించారు.

ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి జున్ను రవికుమార్ మాట్లాడుతూ గత 32 రోజుల నుండి రిలే నిరాహార దీక్షలు కొనసాగుతూ ఉన్న అధికార పార్టీ స్థానిక ఎమ్మెల్యే రేగా కాంతారావు మరియు ప్రజల ఓట్లతో గెలిచిన ప్రజాప్రతినిధులు దీక్షా శిబిరాన్ని సందర్శించి ధైర్యం ప్రకటించకపోవడం విచారకరమని ఎద్దేవా చేశారు. నియోజకవర్గం నుండి ప్రజా ప్రతినిధులు భవిష్యత్తులో ఓట్ల కోసం ఈ ప్రాంతంలో ప్రజల వద్దకు విచ్చేసినప్పుడు వీరిని తరిమి కొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు.పినపాక నియోజకవర్గ అధ్యక్షుడు ఇర్పా రవికుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ముంపు ప్రాంత ప్రజలందరూ అష్ట కష్టాలలో ఉండి 32 రోజులుగా మాగోడు వినండి అని అన్న పానీయాలు మాని నిరాహార దీక్షలు చేస్తుంటే రాజకీయ ప్రయోజనాలు గురించి ఆలోచించడం ఏంటని స్థానిక ఎమ్మెల్యే రేగా కాంతారావుని సూటిగా



ప్రశ్నించారు.

అధికార టీఆర్ఎస్ పార్టీ ఎన్నికల్లో ఓట్లను డబ్బుతో కొనాలని లేదా గెలిచిన ఎమ్మెల్యేలని సంతలో పశువులను కొన్నట్లు కొని అధికారం చాలా ఇస్తామని అహంకారంతో విర్రవీగుతున్నారని వీరి అహంకారానికి త్వరలో సరైన సమాధానం ఉంటుందని తీవ్రంగా మండిపడ్డారు.దీక్షలో కూర్చున్న వారికి జిల్లా ప్రధాన కార్యదర్శి జున్ను రవి,కే కరుణాకర్, స్వేరో ఉపాధ్యక్షుడు బూర్గుల కరుణాకర్,డి.ఎస్.పి జిల్లా కన్వీనర్ మధుమహారాజ్ , వెంకట మహారాజ్,సిపిఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు, వైయస్సార్ టిడిపి నాయకులు వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ మండల నాయకులు బాగే వెంకట్రావు, వాజిద్,ఎస్.కె ముజీద్, కొమర వెల్లి బాచి ప్రసాద్, శాంకూరి వెంకటేశ్వర్లు పిల్లలమర్రి శ్రీను,కుంజా వెంకటరమణ,గౌస్య బేగం, జేఏసీ కన్వీనర్ కే.వి రమణ, ప్రధాన కార్యదర్శి దామర శ్రీను తదితరులు మద్దతుగా దీక్షలో పాల్గొన్నారు.


విలేకర్లు కావలెను

www.epaper.vijayamdaily.com

విజయం అక్షర సమరానికి నాంది

సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు, నేర్పు గల జర్నలిస్టులకు విజయం తెలుగు దిన పత్రిక ఆహ్వానం పలుకుతోంది. భద్రాద్రి- కొత్తగూడెం జిల్లాలో పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు అసక్తి గల వారు సంప్రదించగలరు.

ఖాళీల వివరాలు

కొత్తగూడెం టౌన్, కొత్తగూడెం రూరల్, లక్ష్మీదేవిపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్, అన్నపురెడ్డిపల్లి, ములకలపల్లి, పాల్వంచ టౌన్, పాల్వంచ రూరల్, దమ్మపేట, భద్రాచలం టౌన్, భద్రాచలం రూరల్, దుమ్ముగూడెం, చర్ల, పినపాక, కరకగూడెం, ఆళ్లపల్లి, గుండాల, ఇల్లందు టౌన్, ఇల్లందు రూరల్,

నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు:

కొత్తగూడెం,భద్రాచలం, ఇల్లందు

సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565, 9010423030.


## రావయ్యా.. శీనయ్యా..!



- **పినపాకలో పొంగులేటికి నీరా 'జనం'**
- **పలకరింపులు... పరామర్శలతో సాగిన మాజీ ఎంపీ పర్యటన**
- **ఆర్థికసాయాలతో పలు కుటుంబాలకు ఆసరా**

**(పినపాక/మణుగూరు, సెప్టెంబర్ 19(విజయంన్యూస్):** జగమంతా... జనమంతా మెచ్చే నాయకుడు పొంగులేటికి పినపాకలో నీరాజనం' పలికారు. రావయ్యా... శీనయ్య అంటూ అపూర్వ స్వాగతంతో భారీ కారు, ద్విచక్ర వాహనాల ర్యాలీని నిర్వహించారు. రావాలి శీనన్న... కావాలి శీనన్న అంటూ నినాదాలు చేశారు. పుష్పగుచ్ఛాలు ఇచ్చి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. సోమవారం భద్రాద్రికొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గంలో తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటన పలకరింపులు... పరామర్శలతో కొనసాగింది. పర్యటనలో భాగంగా పినపాక మండలంలోని దుగినేపల్లి, చెగర్మల, ముకుందాపురం, భూపతి రావుపేట, జానంపేట, విప్పలగుంపు, దేవనగరం, సింగిరెడ్డిపల్లి, మద్దులగూడెం, వెంకట్రావు పేట, చింతల బయ్యారం, పాతరెడ్డిపాలెం, బయ్యారం, మల్లారం, రాజుపేట, గడ్డిగూడెం, పొట్లపల్లి, గడ్డంపల్లి, సీతంపేట, రావిశెట్టిగూడెం, ఉప్పాక గ్రామాలను, మణుగూరు మండలంలోని రామానుజవరం, విప్పల సింగారం గ్రామాలను సందర్శించారు. ఆయా గ్రామాల్లో జరిగిన శుభ, అశుభ కార్యక్రమాల్లో









పాల్గొన్నారు. ఆర్థికసాయాలను అందజేసి పలు కుటుంబాలకు ఆసరాగా నిలిచారు. ప్రజల ఆదరాభిమానాలే తనకు శాశ్వతం అని మరోమారు స్పష్టం చేశారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, డీసీసీబీ మాజీ ఛైర్మన్ మువ్వా విజయబాబు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, తెరాసరాష్ట్ర నాయకులు ఊకంటి గోపాలరావు, అశ్వాపురం ఎంపీపీ ముత్తినేని సుజాత, కొణిజర్ల ఎంపీపీ గోసు మధు తదితరులు ఉన్నారు.